**12-07-2023** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు మీరు పవిత్ర జీవాత్మలుగా అవ్వాలి. ఈ సమయంలో పవిత్ర జీవాత్మలు ఎవ్వరూ లేరు, అందుకే స్వయాన్ని మహాత్మ అని కూడా చెప్పుకోలేరు"

ప్రశ్న:- సత్యయుగ రాజ్యం అనే బహుమతి ఏ పిల్లలకు ప్రాప్తిస్తుంది?

జవాబు:- ఏ పిల్లలైతే శ్రీమతము ఆధారంగా స్మృతి రూపీ రేస్ లో నంబర్ వన్ లోకి వెళ్తారో, వారికే రాజ్యం అనే బహుమతి లభిస్తుంది. తీవ్ర వేగముతో రేస్ చేసినట్లయితే రిజిస్టర్ లో పేరు బాగుంటుంది మరియు బహుమతికి అధికారులుగా అవుతారు. పిల్లలైన మీరు దూరదృష్టి కలవారిగా అయి చాలా సుదూరమైన రేస్ ను చేస్తారు. ఒక్క క్షణములో మీ లక్ష్యము (పరంధామం) వరకు చేరుకొని మళ్ళీ తిరిగి వస్తారు. మొదట మేము ముక్తిలోకి వెళ్తాము, ఆ తర్వాత జీవన్ముక్తిలోకి వస్తాము అని మీ బుద్ధిలో ఉంది. మీ వంటి రేస్ ఇంకెవ్వరూ చేయలేరు.

పాట:- చివరికి నేడు ఆ రోజు వచ్చింది... (ఆఖిర్ వో దిన్ ఆయా ఆజ్...)

ఓం శాంతి. చివరికి నేడు ఆ రోజు వచ్చింది అని ఎవరికి తెలుసు? మనం ఆ తండ్రికి సమ్ముఖముగా ఉండే ఆ రోజు చివరికి వచ్చింది అని పిల్లలకు తెలుసు. ఆత్మ ఈ శరీరము ద్వారా అంటుంది. ఇప్పుడు మీరు కూర్చున్నారు, ఆత్మలమైన మనము ఇప్పుడు పరమపిత పరమాత్మ సమ్ముఖములో కూర్చున్నాము అని మీకు తెలుసు. తప్పకుండా 5,000 సంవత్సరాల క్రితం కూడా ఆత్మలమైన మనము అనగా జీవ ఆత్మలము పరమాత్మను సమ్ముఖముగా కలుసుకున్నాము. ఇది నా శరీరము - అని ఆత్మ అంటుంది. ఇది నా ఆత్మ - అని శరీరము అనదు. ఆత్మలైన మన తండ్రి చివరికి నేడు వచ్చారు. భక్తి తర్వాత జ్ఞానాన్ని ఇచ్చేందుకు వారు తప్పకుండా రావాలి కూడా. జ్ఞానం ద్వారా సద్గతిని ఇచ్చేందుకు చివరికి వారు వచ్చారు. ఇది మొత్తం ప్రపంచమంతటికీ తెలియదు. వారు మొత్తం ప్రపంచానికి సమ్ముఖంగా రాలేరు కూడా. పిల్లలైన మీకు కూడా నంబరువారు పురుషార్థానుసారముగా నిశ్చయము ఉంది. మొదట నేను ఆత్మను అని నిశ్చయము చేసుకుంటారు, ఆ తర్వాత మా తండ్రి మళ్ళీ వచ్చి ఉన్నారు అని నిశ్చయము చేసుకుంటారు. అందరూ ఈ విధముగానే నిశ్చయము ఏర్పరచుకుంటారు అని మీరు భావిస్తూ ఉండవచ్చు, కానీ అలా కూడా జరుగదు. వీరు ఎటువంటి విచిత్రులంటే వీరిని ఘడియ-ఘడియా మర్చిపోతారు. మనం ఒక ఆత్మ అని, పరమపిత పరమాత్మని సమ్ముఖముగా ఉన్నాము అని మర్చిపోతారు. పతిత జీవాత్మలను పావనంగా తయారుచేయడానికి పరమపిత పరమాత్మ వస్తారు అన్నది ప్రపంచానికి కూడా తెలుసు. జీవ ఆత్మలు ఆత్మలను పవిత్రంగా తయారుచేయడానికి రారు. అందరూ జీవాత్మలే, పరమపిత పరమాత్మ ఒక్కరే, వారిని జీవాత్మ అని అనరు ఎందుకంటే వారికి స్థూల లేక సూక్ష్మ శరీరము ఏదీ లేదు. ఈ విషయాన్ని తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మీరు ఏ నామధారులనైతే చూస్తారో, బ్రహ్మ, విష్ణు, శంకరుల చిత్రాలనేవైతే చూస్తారో, వారు సూక్ష్మవతనములో ఉంటారు. వారు కూడా సూక్ష్మ జీవ ఆత్మలే. ఇవి బాగా అర్థం చేసుకోవలసిన విషయాలు. మనుష్యులు, ఫలానా మహాత్మ అని అంటారు కానీ పతిత ప్రపంచములోకి మహాత్ములు ఎక్కడి నుండి రాగలరు! ఇక్కడ ఉన్నతోన్నతమైన పావనులు ఎవ్వరూ ఉండరు. అయితే, ఆ ఉన్నతోన్నతుడైన తండ్రి పావనంగా తయారుచేసి వెళ్ళారు. సత్యయుగ ఆదిలో దేవీ-దేవతలు ఉండేవారు. ఇంతకుముందు పవిత్ర ఆత్మలు ఉండేవారని, ఇప్పుడు పతిత జీవాత్మలు ఉన్నారని మీరు తప్పకుండా అర్థం చేసుకుంటారు. పావన జీవ ఆత్మలు కూడా ఉండేవారు. తప్పకుండా సత్యయుగ ఆది నుండి సృష్టిపై పవిత్ర జీవ ఆత్మలు ఉండేవారు. వారిని మహాన్ ఆత్మలు అని అంటారు. తండ్రి అర్థం చేయిస్తారు, పతిత ప్రపంచములో మహాన్ ఆత్మలు ఎవ్వరూ ఉండరు. అందరూ పతిత జీవ ఆత్మలే. పతిత జీవ ఆత్మలు తప్పకుండా ఇతరులను కూడా పతితులుగానే తయారుచేస్తారు. అక్కడ పవిత్ర జీవ ఆత్మలు ఉంటారు, వారు ఏం చేస్తారు? వారు పవిత్ర జీవ ఆత్మలుగా తయారుచేస్తారని కాదు. అలా కాదు. అక్కడ తయారుచేసే విషయం ఉండదు. ఈ సమయంలో అందరూ పవిత్ర జీవ ఆత్మలుగా అవుతారు. అక్కడ అందరూ పావనులే ఉంటారు. ఇంత పావనంగా తయారుచేసేవారు ఎవరు? తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు, మీరు దేవీ-దేవతలుగా ఉన్నప్పుడు పావనులుగా ఉండేవారు. ఇక్కడకు వచ్చి మీరు పతితులుగా అయ్యారు. ఇది పాప జీవ ఆత్మల ప్రపంచము. పాప జీవ ఆత్మలు - అన్న పదాలను పూర్తిగా స్పష్టంగా అర్థం చేయించాలి ఎందుకంటే ఆత్మ కూడా పతితముగానే ఉంది, శరీరము కూడా పతితముగానే ఉంది. అక్కడ మహాత్మ అన్న పదాన్ని ఉపయోగించరు. అక్కడ అందరూ పవిత్రులే ఉంటారు, అందుకే దేవీ-దేవతలు అని అంటారు.

సర్వ గుణ సంపన్నులు, 16 కళల సంపూర్ణులు, అహింసయే పరమ ధర్మం గల జీవ ఆత్మలు ఉంటారు. సంపూర్ణ నిర్వికారులు అనగా సంపూర్ణ పవిత్రులు. సన్యాసులు పవిత్రంగా ఉండేందుకు పురుషార్థం చేస్తారని పిల్లలైన మీకు అర్థం చేయించడం జరుగుతుంది. మంచి-మంచి సన్యాసులు పవిత్రంగా ఉంటారు, వారిని మహాత్ములు అని అంటారు. పవిత్రంగా ఉండేందుకు వేరుగా ఉంటారు. కానీ వారు నివృత్తి మార్గానికి చెందినవారు. వారిని భక్తి మార్గంలో మహాత్ములు అని అంటారు, జ్ఞాన మార్గంలో అలా అనరు. జ్ఞానం మరియు భక్తి, రెండు వేరు-వేరుగా గానం చేయబడతాయి. అర్ధకల్పం సత్య, త్రేతాయుగాలలో జ్ఞానం యొక్క ప్రారబ్ధము ఉంటుంది, ఇక్కడేమో భక్తి యొక్క ప్రారబ్ధము అని అంటారు. ఇది భక్తి మార్గము. మొదట భక్తి కూడా అవ్యభిచారిగా ఉంటుంది, తర్వాత అంతిమంలో తమోప్రధానమైన వ్యభిచారీ భక్తి ఉంటుంది. ఇప్పుడు వ్యభిచారీ భక్తి అంతమవ్వనున్నది, అందుకే తండ్రి వచ్చారు. తండ్రి ఒకేసారి వచ్చి జ్ఞానం ద్వారా అర్ధకల్పం కొరకు మీ ప్రారబ్ధాన్ని తయారుచేస్తారు. మీరు నంబరు వన్ పురుషార్థము చేస్తారు. కొందరు రాజు-రాణులుగా అవుతారు, మరికొందరు ప్రజలుగా లేక దాస-దాసీలుగా అవుతారు ఎందుకంటే రాజధాని స్థాపన అవుతోంది.

మీరు ఇప్పుడు దూరదృష్టితో కూడిన బుద్ధి కలవారిగా అవుతారు. దూరదృష్టితో కూడిన బుద్ధి కలవారిని త్రికాలదర్శులు అని అంటారు. ఎవరికైతే మూడు లోకాల, మూడు కాలాల జ్ఞానం ఉంటుందో వారిని త్రికాలదర్శులు అని అంటారు. ఇప్పుడు మీరు మూడు లోకాలనూ తెలుసుకున్నారు. మూలవతనము, సూక్ష్మవతనము మరియు స్థూలవతనము, మూడు లోకాలు కదా. ఇప్పుడు మీరు దూరదృష్టి కలవారిగా అయ్యారు. మీ బుద్ధి ఆది నుండి అంతిమం వరకూ నంబరువారు పురుషార్థానుసారముగా వెళ్తుంది. కొందరు బలహీనులు ఉంటారు, వారు రేస్ లో వెనుక ఉండిపోతారు. ఇది చాలా పెద్ద దూరదృష్టి గల రేస్. ఆత్మల రేస్ గురించి ఎప్పుడూ విని ఉండరు. మనం విద్యార్థులమని, ఇది మన రేస్ అని, ఫలానా లక్ష్యము వరకు చేరుకొని మళ్ళీ తిరిగి రావాలని ఆత్మలైన మీకు తెలుసు. ఆత్మలైన మీకు ఇది చాలా సుదూరమైన రేస్. మనం వాస్తవానికి అక్కడి నివాసులమేనని బుద్ధికి తెలుసు. ఒక్క క్షణములో మనం అక్కడికి చేరుకుంటాము, జీవన్ముక్తులుగా అయిపోతాము. మనం నిజానికి పరంధామ నివాసులము. మనం పరంధామానికి వెళ్తాము, మళ్ళీ వస్తాము అని యథార్థ రీతిగా బుద్ధికి తెలుసు. ఏ విధముగా రేస్ లో లక్ష్యం వరకు చేరుకొని మళ్ళీ తిరిగి వస్తారో, అలా మనం కూడా తండ్రి వద్దకు వెళ్తాము, మళ్ళీ తిరిగి వస్తాము. ఇప్పుడు ఆత్మలు రేస్ నేర్చుకుంటున్నారు. మీరు అందరికీ చెప్తారు - మన్మనాభవ, బుద్ధి యోగాన్ని తమ తండ్రితో మరియు పరంధామంతో జోడించండి, అక్కడ మీరు అశరీరులుగా ఉంటారు. ఇది కేవలం మీ బుద్ధిలోనే యథార్థముగా ఉంది. మూడు కాలాల, మూడు లోకాల జ్ఞానం మీ బుద్ధిలో ఉంది. 84 జన్మల జ్ఞానం ఇంకెవ్వరిలోనూ ఉండదు. మనం ఈ ఛీ-ఛీ ప్రపంచం నుండి, ఛీ-ఛీ శరీరము నుండి ముక్తులుగా అయి వెళ్ళాలి అని మీకు తెలుసు. ఇప్పుడు మనం వెళ్తున్నాము. తండ్రి రోజూ ఈ రేస్ ను నేర్పిస్తారు. మీ రేస్ అవినాశీ. తండ్రిని ఎంత ఎక్కువగా స్మృతి చేస్తారో, అంతగా రిజిస్టర్ లో మీ పేరు బాగుంటుంది. వీరి బుద్ధి యాత్ర చాలా తీవ్రముగా ఉంది అని అంటారు. స్మృతి ద్వారానే వికర్మలు వినాశనమవుతాయి. స్మృతి చేయకపోతే వికర్మలు వినాశనమవ్వవు, దీని కారణముగా చివరిలో ఉండిపోతారు. ప్రజలుగా లేక దాస-దాసీలుగా అవ్వడమంటే, అది బహుమతి ఏమీ కాదు. నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవ్వడము - దీనిని బహుమతి అని అంటారు. తండ్రి రాజ్యమనే బహుమతిని ఇస్తారు, అది కూడా వారి మతముపై నడుస్తూ పరుగు తీస్తే అప్పుడు ఇస్తారు. కొందరు రెండు అడుగులు కూడా పరుగు తీయరు. వారు ప్రజల్లోకి వచ్చేవారైతే పూర్తిగా తక్కువ పదవిని పొందుతారు. ఇక్కడ ఉండేవారైనా సరే, రాజరికంలో చాలా తక్కువ పదవిని పొందుతారు. మీ బుద్ధి ఎంత విశాలమైనదిగా అయ్యింది.

ఇప్పుడు బెంగుళూరు, మద్రాస్ పిల్లలు కూర్చున్నారు, వారికి ఎవరైనా కూర్చొని మద్రాసీ భాషలో అర్థం చేయించాలి. మన భాష అయితే హిందీ. కల్పపూర్వము కూడా ఇలాగే అర్థం చేయించి ఉంటారు. భగవంతునికి అన్ని భాషలూ ఎందుకు తెలియవు అని అంటారు! కానీ అది డ్రామాలో లేదు. డ్రామాలో ఉండి ఉంటే నేను అన్ని భాషలలోనూ భాషణ చేసేవాడిని. భిన్న-భిన్న భాషల వారు కూర్చొని ఉంటే, నేను అన్ని భాషలలోనూ మాట్లాడుతానా? అది సాధ్యం కాదు. ఒకరిద్దరికి అయినా కూడా ఎంతవరకని వినిపించగలను. గందరగోళం అయిపోతుంది. కావున మీరు అర్థం చేయించాలి - బాబా కల్పపూర్వము ఏ భాషలోనైతే అర్థం చేయించారో, అదే భాషలో అర్థం చేయిస్తారు, అందుకే హిందీకి ప్రాధాన్యత ఉంది. ఇంగ్లీష్ కూడా అవసరము ఎందుకంటే ఇక్కడివారికి ఇంగ్లీషు వారితో ఎక్కువ కనెక్షన్ ఉంది. రష్యా, అమెరికా మొదలైనవారికి వారి-వారి భాషలు ఉన్నాయి. వారంతా ఒక్క క్రిస్టియన్ ధర్మం వారే, కానీ భాషలు ఎన్నో ఉన్నాయి. ఇక్కడ కూడా అందరూ భారతవాసులే, ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం వారే, కానీ తమ ధర్మాన్ని మర్చిపోయారు.

ఎన్ని భాషలు ఏర్పడ్డాయి. అంతా కలిసిపోయి ఉంది. ఎవరిది ఏ భాషనో, వారికి ఆ భాషలో వినిపించాలి. ఇందులో కూడా - అర్థం చేసుకొని అర్థం చేయించగలిగేలా చాలా చురుకైనవారు కావాలి. మీతో పాటు ఎటువంటివారిని తీసుకురావాలంటే, వారు మీకు ఏక్యురేట్ గా అర్థం చేయించగలగాలి. ఇది అన్నింటికన్నా పెద్ద చైతన్య తీర్థము. అవన్నీ జడమైన తీర్థాలు. సాధు-సన్యాసులు, మహాత్ములు అందరూ అక్కడికి వెళ్తారు, చాలా దూర-దూరాలకు వెళ్తారు. ఎవరైతే భారత్ ను పావనంగా తయారుచేసి వెళ్ళారో, వారి మందిరాలలోకి వెళ్తారు. ఇవి కూడా అర్థం చేసుకోవలసిన విషయాలు కదా. తండ్రి అంటారు, వృక్షము యొక్క శాఖోపశాఖలు, ఆకులు మొదలైనవాటి విస్తారాన్ని ఎంతని అర్థం చేయించాలి! ఇవన్నీ చిన్న-చిన్న శాఖోపశాఖలని మీరైతే అర్థం చేసుకున్నారు. కొమ్మలలో కూడా ఎన్ని ఆకులు ఉంటాయి. లెక్కలేనన్ని మతాలు-మార్గాలు ఉన్నాయి. మీ కాండము ఎంత పెద్దగా ఉండాలి. ఎన్ని ఆకులు ఉండాలి. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం సత్యయుగము నుండి కొనసాగుతూ వచ్చింది. కావున హిందువులు ఎంతమంది ఉంటారు. కానీ హిందువులుగా కూడా లేరు, వేరే ధర్మాలలోకి కన్వర్ట్ అయిపోయారు. ఇది కల్పవృక్షము, ప్రారంభంలో ఆది సనాతన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారు ఉండేవారు. హిందువులుగా పిలువబడేవారు కూడా వాస్తవానికి ఆది సనాతన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారే, కానీ కన్వర్ట్ అయిపోయారు. తండ్రి అంటారు, నేను వచ్చి మళ్ళీ ఆ దేవీ-దేవతా ధర్మముగా పిలువబడే ధర్మాన్ని స్థాపన చేస్తాను. ఎవరైతే కన్వర్ట్ అయిపోయారో, వారే మళ్ళీ వచ్చి వారసత్వాన్ని తీసుకుంటారు. ఎప్పుడైతే దేవీ-దేవతలుగా పిలువబడేవారు ఒక్కరు కూడా ఉండరో, అప్పుడే తండ్రి వస్తారు. వారు వచ్చి - మీ జడమైన స్మృతిచిహ్నాలు నిలిచి ఉన్నాయి అని అర్థం చేయిస్తారు. క్రైస్టు వచ్చినప్పుడు వారి ధర్మానికి సంబంధించిన చర్చిలు మొదలైనవి జరగవు. ఇక్కడైతే ఇప్పుడు కూడా దేవతల మందిరాలు మొదలైన గుర్తులు ఉన్నాయి. మీ రాజ్యం ఎప్పుడైతే ఉంటుందో, అప్పుడు క్రైస్టు మొదలైనవారి పేరు-గుర్తులు ఉండవు. ఇక్కడైతే అందరి పేర్లు-గుర్తులు ఉన్నాయి. క్రైస్టు ఎప్పుడు వచ్చారు, క్రిస్టియన్ ధర్మం ఎలా స్థాపనయ్యింది, క్రైస్టు ఇప్పుడు ఏ శరీరములో ఉంటారు - ఇది మీకు తెలుసు. తప్పకుండా పతిత శరీరములోనే ఉంటారు. వారు స్వయమైతే పావనులు కదా. పిల్లలైన మీ బుద్ధిలో మొత్తం జ్ఞానమంతా ఉంది. మిమ్మల్ని దూరదృష్టికలవారిగా చేయడం జరిగింది. ఆత్మలైన మనం ఎక్కడ ఉంటాము, ఎక్కడి నుండి వస్తాము, ఇది ఎవ్వరికీ తెలియదు. ఆ నివాస స్థానమునే పరమాత్మగా భావించారు. వాస్తవానికి ఆత్మ అసత్యముగా అవ్వడంతో శరీరము కూడా అసత్యమైనదిగా అవుతుంది. సాధువులు - అసత్యమైన మాయ, అసత్యమైన కాయము... కానీ ఆత్మ మాత్రం నిర్లేపి అని అంటారు. వారికి అనువైన విషయాన్ని చెప్తారు. అసత్యమైన ఆత్మ, అసత్యమైన ఆత్మ యొక్క శరీరము అని ఎందుకు అనరు. శరీరాన్నే చితిపై పడుకోబెడతారు. ఆత్మను చితిపై పడుకోబెట్టరు కదా. చితిపై శరీరాన్నే పెడతారు. ఆత్మ అయితే ఒక శరీరాన్ని వదిలి వెళ్ళి ఇంకొక శరీరములోకి ప్రవేశిస్తుంది. ఇది అర్థం చేసుకోవలసిన విషయము. సాధు-సన్యాసులు మొదలైనవారికెవరికైనా మీరు అర్థం చేయించవచ్చు. ఇక్కడ పతిత ప్రపంచములో మహాత్ములు ఎవ్వరూ లేరు. మహాన్ ఆత్మలను పావన ఆత్మలు అని అంటారు. కావున శరీరము కూడా పావనమైనదే కావాలి. ఇది ఇనుప యుగ ప్రపంచము. కన్య ఎప్పటివరకైతే వికారాలలోకి వెళ్ళదో, అప్పటివరకూ పూజించబడుతుంది. మీరు వచ్చి మమ్మల్ని పావనముగా, పవిత్రముగా తయారుచేయండి - అని పవిత్రత కొరకే పిలుస్తారు. వారు పిలుస్తున్నారంటే, మీరు వారిని మహాన్ ఆత్మలు అని ఎలా భావించగలరు. మహాత్ములు ఎవ్వరూ లేరు. వీరు విచిత్రులైన పరమపిత పరమాత్మ. మీకు తెలుసు, పావన జీవ ఆత్మలమైన మనమే దేవీ-దేవతలుగా ఉండేవారము, మనమే ఇప్పుడు పతితులుగా అయిపోయాము, ధర్మభ్రష్టులుగా ఉన్నాము. క్రిస్టియన్లకు తమ ధర్మం గురించి తెలుసు. మేము క్రిస్టియన్లము అని వెంటనే అంటారు. ఉన్నతోన్నతమైన ధర్మానికి చెందిన మీరు మీ ధర్మాన్ని మర్చిపోయారు. మర్చిపోవడంతో ధర్మభ్రష్టులుగా, కర్మభ్రష్టులుగా అయిపోయారు. మీరు శ్రేష్ఠాచారులుగా ఉండేవారు, ఇప్పుడు రావణుడు భ్రష్టాచారులుగా చేసేసాడు. ఈ అర్థాన్ని కూడా మీరే అర్థం చేసుకోగలరు. పిల్లలైన మీరు ఇప్పుడు మీ భవిష్య ఉన్నతమైన భాగ్యాన్ని తయారుచేసుకోవడానికి ధారణ చేస్తున్నారు. శ్రీమతాన్ని ఉల్లంఘించడంతో భాగ్యానికి అడ్డు గీత పడిపోతుంది. శ్రీమతాన్ని ఇచ్చేవారు తండ్రి అన్న విషయాన్ని కూడా మర్చిపోతారు. చివరికి ఆ రోజు నేడు వచ్చింది, ఇది మీకు తెలుసు. అందరికీ ఏక్యురేట్ గా తెలియదు. ఎప్పుడైతే పూర్తిగా అర్థం చేసుకుంటారో, అప్పుడు అంతిమంలో తెలుసుకుంటారు. ఇప్పుడైతే ఘడియ-ఘడియా మర్చిపోతారు. ఏ ఒక్కరో సత్యం చెప్తారు. అబద్ధము చెప్పడానికి పెద్ద ఆలస్యం చేయరు. మాయ మంచి-మంచి శక్తిశాలి పిల్లలకు చెంపదెబ్బ వేస్తుంది. తండ్రికి అన్నీ తెలుసు. మీరు పొరపాట్లు చేస్తున్నారు, చాలా డిస్సర్వీస్ చేస్తున్నారు అని చెప్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక

పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. దూరదృష్టి కలవారిగా అయి మూడు లోకాలను, మూడు కాలాలను తెలుసుకొని బుద్ధి ద్వారా రేస్ చేయాలి. ఈ ఛీ-ఛీ ప్రపంచము, ఛీ-ఛీ శరీరము నుండి విముక్తులుగా అవ్వాలి.

2. అబద్ధము చెప్పే అలవాటును తొలగించి వేయాలి. శ్రీమతాన్ని ఉల్లంఘించి డిస్సర్వీస్ చేయకూడదు.

వరదానము:- లౌకిక వృత్తి-దృష్టిని పరివర్తన చేసి అలౌకికతను అనుభవం చేసే జ్ఞానీ ఆత్మా భవ

లౌకిక సంబంధాలలో ఉంటూ హద్దులోని సంబంధాలను చూడకుండా ఆత్మను చూడండి. ఆత్మను చూడడం ద్వారా సంతోషమన్నా కలుగుతుంది లేక దయ అన్నా కలుగుతుంది. పాపం ఈ ఆత్మ పరవశమై ఉంది, అజ్ఞానంలో ఉంది, ఈ ఆత్మకు ఏమీ తెలియదు, నేను జ్ఞానవాన్ ఆత్మను కావున ఆ జ్ఞానం ఎరుగని ఆత్మపై దయ చూపించి నా శుభభావన ద్వారా మార్చి చూపిస్తాను. తమ వృత్తి మరియు దృష్టిని పరివర్తన చేయడమే అలౌకిక జీవితము. ఏ పనినైతే అజ్ఞానులు చేస్తారో, దానిని జ్ఞానీ ఆత్మలైన మీరు చేయకూడదు. మీ సాంగత్యపు రంగు వారికి అంటుకోవాలి.

స్లోగన్:- మీ శ్రేష్ఠ కర్మల ద్వారా విశ్వపిత పేరును ప్రఖ్యాతము చేయడమే విశ్వ కళ్యాణకారులుగా అవ్వడము.